మంత్రి చేతులమీదుగా ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు

విశాలాంధ్ర - పార్వతీపురం : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతులమీదుగా జిల్లా ఉత్తమ అధికారిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల క్వాలిటీ కన్సల్టెంట్ డాక్టర్ డి.రమణకుమార్ శుక్రవారం ప్రశంసపత్రాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, సబ్ కలెక్టర్లు వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి హేమలతలు పాల్గొన్నారు. ఉత్తమ అధికారి అవార్డు పొందిన డాక్టర్ రమణకుమార్‌ను వైద్య అధికారులు, తోటి సిబ్బంది, పత్రిక సోదరులు అభినందనలు తెలిపారు.

సీతానగరం : జిల్లా ఉత్తమ అధికారిగా సీతానగరం, పార్వతీపురం మండలాల్లో మండల ఇంజనీరింగ్ అధికారిగా పనిచేస్తున్న జి.చంద్రమౌళి శుక్రవారం ప్రశంసాపత్రాన్ని తీసుకున్నారు. ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని పొందిన మండల ఇంజనీరింగ్ అధికారి చంద్రమౌళిని అధికారులు సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అభినందనలు తెలిపారు.

పార్వతీపురం : జిల్లా ఉత్తమ అధికారిగా పార్వతిపురం పట్టణ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కొమిరి కృష్ణమూర్తి ప్రశంసా పత్రాన్ని తీసుకున్నారు. కృష్ణమూర్తి చేసిన సేవలకు అనేక అవార్డులు, రివార్డులు, ప్రశంసలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. ఉత్తమ అధికారిగా ఎంపికైన కృష్ణమూర్తినీ పలువురు అభినందనలు తెలిపారు.

పార్వతీపురం : జిల్లా ఉత్తమ అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ శుక్రవారంనాడు ప్రశంసపత్రాన్ని తీసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారిని పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాల వ్యవసాయ అధికారులు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయఅధికారులు, సిబ్బంది రైతులు అభినందించారు.

పార్వతీపురం : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతులమీదుగా జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న హెూమ్ గార్డ్ ముడిలి సింహాచలం (గోపి)శుక్రవారంనాడు ప్రశంసపత్రాన్ని తీసుకున్నారు. సింహాచలమును పోలీస్ సిబ్బంది, తోటి హెూంగార్డులు అభినందించారు.

పార్వతీపురం : జిల్లా పౌర సంబంధాల శాఖ పరిధిలో జిల్లాఉత్తమ అధికారిగా జిల్లా పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ శుక్రవారంనాడు ప్రశంసపత్రాన్ని తీసుకున్నారు. ఆయనతోపాటు కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ సుజాత కూడా ఉత్తమఅధికారి ప్రశంసపత్రాన్ని తీసుకున్నారు. ఉత్తమ అవార్డులు పొందిన డిపిఆర్ఓ రమేష్ ను, జూనియర్ అసిస్టెంట్ సుజాతలను జిల్లా పౌర సంబంధాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితోపాటు జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

సీతానగరం : పార్వతీపురం ఆర్టీసీ డిపోలో సెక్యూరిటీ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుంకరి అప్పారావు తన విధుల్లో సక్రమంగా పనిచేయడంతో ఉత్తమ అధికారి అవార్డును ఇచ్చినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి పి వెంకటేశ్వరరావు తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పార్వతీపురం డిపో మేనేజర్ చేతులమీదుగా ఆయన అవార్డును తీసుకున్నారు. ఉత్తమ అవార్డును పొందిన అప్పారావుకు ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఉత్తమ అధికారిగా ఎంపికైన అప్పారావును సీతానగరం మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే సూచన నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల వలన ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు జరగరాదని, ఇందుకోసం ముందుగా గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 17,18 తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున లోతట్టు, నదీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలను దండోరా, మైక్ ద్వారా ప్రచారం చేస్తూ అప్రమత్తం చేయాలని అన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, పశువులను కడగడం, ఇసుకను త్రవ్వడం వంటి పనులు చేపట్టరాదని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి పంట నష్టం జరగకుండా చూడాలని, పంట కాలువలు, గట్లు తెగిపోకుండా ఇసుక బస్తాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడం, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో నదులు, వాగులు, వంకలు, చెరువులను ఎవరూ దాటకుండా, దిగకుండా సూచనలు చేయాలని తెలిపారు. శిథిలావస్థలోని భవనాలు, పాఠశాలల్లో ఎవరూ లేకుండా చూసుకోవాలని, విద్యార్థులు ఆరుబయట తిరగకుండా ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల పట్ల విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిత్యం అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య ఆరోగ్యం పట్ల ఆయా శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సమాచారం పొందడం, తీసుకోవడం చేయవచ్చన్నారు.

సీతానగరంలో... సీతానగరం మండలంలో సువర్ణముఖి నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ప్రసన్నకుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కార్యాలయంలో సిబ్బందితో ఉండి ఆదేశాలను గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామాల ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అన్నిరకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయాలలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పలు పాఠశాలల్లో కృష్ణుని జన్మదిన వేడుక సందర్భంగా విద్యార్థులకు శ్రీకృష్ణుడు, యశోద, గోపికమ్మ వేషధారణలు ఆనందాన్ని నెలకొల్పాయి. పట్టణములోని పలు ఆలయాల వద్ద, కూడళ్ళలో, పాఠశాల ప్రాంగణాలలో చిన్న పిల్లలతో ఉట్టి సంబరాలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఆదిత్య పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన పిల్లల వేషధారణలు,ఉట్టి సంబరాలు చూపరులకు ఆనందాన్ని నెలకొల్పాయి.

పురుగులమందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని బూర్జగ్రామానికి చెందిన ఈదిబిల్లి బలరాం నాయుడు వ్యక్తిగతకారణాలతో మనస్థాపంచెంది ఈనెల 13న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు.కుటుంబ సభ్యులు వెంటనే విజయనగరం ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్సపొందుతూ శనివారం ఉదయం మృతిచెందారు. అతనిభార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. గ్రామంలో టిడిపి నాయకుడుగా బలరాంనాయుడు క్రియాశీలకంగా పనిచేసేవారు. ఆయన మృతికి మండలంలోని టిడిపి నాయకులతోపాటు బూర్జ గ్రామంలోని టిడిపి నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

కామ్రేడ్ సిద్ధాబత్తుల సేవలు చిరస్మరణీయం

సంతాప సభలో సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-సాలూరు : కామ్రేడ్ సిద్ధాబత్తుల రామచంద్రరావు ప్రజలకు,సిపిఐ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ పార్టీ నాయకులు అన్నారు. శనివారం సిద్ధాబత్తుల సంస్మరణ సభ రామచంద్రరావు స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రామచంద్రరావు చిత్ర పటానికి పూలదండ వేసి సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం ఉమ్మడి విజయనగరం జిల్లా ఎఐటియుసి నాయకురాలు బలగరాధ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు రామచంద్రరావు సేవలను కొనియాడారు. విజయనగరం జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం,సమ సమాజ స్థాపనకోసం రామచంద్రరావు చివరి శ్వాస వరకు కృషిచేశారన్నారు. కార్మిక హక్కులను కాపాడేందుకు అనునిత్యం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు రామచంద్రరావు అని కొనియాడారు. సాలూరు నియోజకవర్గంలోని అనేక భూ పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. కురుకూటి, మోసూరు,కొట్టక్కి భూ పోరాటాలలో చురుకైన పాత్ర పోషించి పేదలకు న్యాయం చేశారన్నారు. సుదీర్ఘ కాలం పాటు సాలూరు మోటారు కార్మికుల యూనియన్ అధ్యక్షులు సేవలందించారన్నారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగారన్నారు. ఎఐటియుసి ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కొనసాగారన్నారు. జ్యూట్ మిల్ సమస్య పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. పోరాటాలు, నిర్బంధాలతో పలు కేసులను ఎదుర్కొన్నప్పటికీ తను నమ్మిన సిద్ధాంతం కోసం ముందుకు సాగారే తప్ప వెనకడుగు వేయని ధీరుడు రామచంద్రరావు అన్నారు.గిరిజన ప్రాంతాల సమస్యలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండటంతో పాటు వాటి పరిష్కారం కొరకు రామచంద్రరావు విశేష కృషి చేశారన్నారు. పట్టణంలో కౌన్సిలర్‌గా కూడా సేవలందించారన్నారు. రామచంద్రరావు మరణం పార్టీకి, కార్మిక లోకానికి తీరని లోటని మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు అన్నారు. ప్రముఖ న్యాయవాది కండా ప్రసాదరావు మాట్లాడుతూ తన జీవితమంతా పేదల పక్షాన నిలిచిన రామచంద్రరావు పేద ప్రజల గుండెల్లో బ్రతికే ఉంటారన్నారు.ఈ కార్యక్రమం లో పార్వతీపురం మన్యం జిల్లా రైతుసంఘం కార్యదర్శి, మన్యం జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు, సాలూరు మోటారు వర్కర్స్ యూనియన్ నాయకులు గంధం శంకరరావు, బుడితి భారతి, సూర్యం, ప్రసాద్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలను పాత్రికేయులతో కలిసి నిర్వహించుకోవడం సంతోషం

- పాత్రికేయుల సేవలు ప్రశంసనీయం
- సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత, సీఐ వినోద్‌బాబు

విశాలాంధ్ర-చింతపల్లి: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాత్రికేయులతో కలసి నిర్వహించు కోవడం సంతోషంగా ఉందని సీ ఆర్ పీ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డీ వినీత, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వినోద్‌బాబు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక సీ ఆర్ పీ ఎఫ్ క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానం మేరకు వార్తా సేకరణకు వచ్చిన పాత్రికేయులతో వారు (సీఆర్‌పీఎఫ్, ఏపీఎస్‌పి, సివిల్ పోలీసులు) గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేక మవుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో పాత్రికేయులు చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. 24 గంటలు, 365రోజులు ఆన్ డ్యూటీలో ఉండే వ్యవస్థలు పోలీస్, పాత్రికేయ వ్యవస్థలే అన్నారు. ప్రజలకు పోలీసులు రక్షకులైతే, పాత్రికేయులు ప్రజలకు, పాలకులు, అధికారులకు మధ్య వారధులన్నారు. ఎటువంటి ప్రజా సమస్యలనైనా వెలికితీసి అటు ప్రభుత్వం ద్వారా గానీ, ఇటు అధికారుల ద్వారా గానీ సమస్య పరిష్కారం కావడానికి పాత్రికేయులు పోషిస్తున్న పాత్ర అభినందనీయం అన్నారు.అటువంటి పాత్రికేయులతో కలసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించు కోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు పాత్రికేయుల సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ లు వెంకటేశ్వర రావు, వెంకటరమణ, సీ ఆర్ పీ ఎఫ్, ఏ పీ ఎస్ పి, సివిల్ పోలీసులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

బైక్‌తో ఢీకొట్టి పరారైన యువకులు

వ్యక్తికి తలపై తీవ్రగాయం

విశాలాంధ్ర -జీ.కే వీధి : మండలంలోని సంకాడ పంచాయతీ నేషనల్ హైవే లోని సురవరం వెళ్ళే మలుపు వద్ద వెనక నుండి వచ్చి ఢీ కొట్టడంతో పడిపోయిన వెంటనే ఢీకొట్టిన వ్యక్తులు లేచి బైక్ స్టార్ట్ చేసుకొని వెళ్లిపోయారని బాధితులు తెలిపారు.ఈ ప్రమాదంలో కొర్ర బాలరాజు 40 సంవత్సరాల వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.మా వెనుక నుండి అతివేగంగా వచ్చి బలంగా గుర్తుతెలియని వ్యక్తులు ఢీ కొట్టి పరార్ అయ్యారనీ బాధితుడు తెలిపారు.బుధారల్ల పంచాయతీ పిట్టలపాడు గ్రామానికి చెందిన కొర్ర బాలరాజు తల డివైడర్ కి తగిలి తీవ్ర గాయం కాగా అటుగా వస్తున్న ప్రయాణికులు పెదవలస ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-కురుపాం: క్రిష్ణాష్టమి వేడుకలు కురుపాంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సరస్వతీ విద్యానికేతన్‌లో ప్రిన్సిపాల్ కె.శ్రీ రామ మూర్తి నాయుడు ఆధ్వర్యంలో చిన్నారులు శ్రీ క్రృష్ణ, గోపికలు వేషదారణ లలో సాంప్రదాయ నృత్యాలు చేసి సందడి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉట్టి సంబరాల్లో పాల్గొని ఘనంగా శ్రీ క్రృష్ణ జన్మాష్టమి వేడుకలు చిందులు వేశారు. ఉఫాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెయిన్ రోడ్డులో : బిజెపి నాయకులు బోటు అనీల్ కుమార్ ఆధ్వర్యంలో ఉట్టి ఏర్పాటు చేసి శ్రీ క్రృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు.

ఉరి వేసుకుని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మోతుగూడెం : మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఒక వ్యక్తి ఉరివేసుకొని చనిపోవడం జరిగింది దీనికి సంబంధించిన వివరాలు మోతుగూడెం ఎస్సై ఎస్ కే సాదిక్ తెలియజేసారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు మోతుగూడెం ఏపీ జెన్కో హాస్పిటల్‌లో పనిచేస్తున్న గోసాలి అప్పారావు అను వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు బాగా లేకపోవడం వల్ల మరియు గతంలో బైపాస్ సర్జరీ ఏపీంటి సైటీస్ చేపించుకొని తీవ్రమైన ఆరోగ్య సమస్యల వల్ల మానసికంగా కలత చెంది అతను ఉంటున్న ఇంట్లో ఐరన్ రాడ్‌కి ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని తెలియజేశారు. పోస్టుమార్టం నిమిత్తం బాడీని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలియజేస్తాయి.

వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తి సీలేరులో మృతి

కాలువలో పడి తలకి గాయం అవ్వడంతో ప్రమాదం

బంధువులకు సమాచారం వచ్చిన పోలీసులు

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరు పంచాయతీ పరిధిలో మెయిన్ బజార్ రోడ్డు పక్కన కాలవలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి తలకు గాయమై వ్యక్తి మరణించినట్లు సీలేరు ఎస్సై ఎ.రవీంద్ర తెలిపారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రాజా పల్లె గ్రామానికి చెందిన పత్రి సర్వేష్(42), కూలి పని నిమిత్తం సీలేరు గ్రామం చుట్టుపక్కల గ్రామాల్లో వారం రోజులుగా గొడుగులు బాగు చేసుకుంటూ చిన్నచిన్న కూలీ పనులు చేసుకుంటూ ఉండేవాడని, శనివారం ఉదయం రోడ్డు పక్కన కాలవలో ప్రమాదవశాత్తు పడి మరణించి ఉంటాడని అన్నారు. తన దగ్గర ఉన్న ఆధారాలు ప్రకారంగా వరంగల్ జిల్లాకు చెందినట్టు గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

స్వాతంత్ర్య ఫలాలను ప్రజలకు చేరువ చేయాలి

వేర్వేరు కార్యక్రమాలలో తెదేపా, కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి : స్వాతంత్ర్య ఫలాలను ప్రజలకు చేరువ చేయాలని తెదేపా, కాంగ్రెస్ పార్టీల నాయకులు అన్నారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా నాయకులు, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీల ముఖ్య నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్లు పూర్తి చేసుకుని 79వ ఏట అడిగిన శుభ సందర్భంలో ఆయా ప్రముఖులైన దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా నాయకులు, దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ ఎందరో వీరుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఆ స్వాతంత్ర్య ఫలాలు నేటికీ అందని మారుమూలగిరి గ్రామాలను ఉన్నాయన్నారు. అటువంటి మారుమూల గ్రామాల ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేర్చవలసిన బాధ్యత ప్రభుత్వాలు, అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రవీంద్ర మరణం తీరని లోటు

తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకుడు పాండురంగ స్వామి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : శెట్టి రవీంద్ర మరణం తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకుడు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. మండలంలోని తూటంగి పంచాయితీ గేదెల బంద గ్రామానికి చెందిన శెట్టి రవీంద్ర శుక్రవారం కేజీహెచ్ లో చికిత్స పొందుతూ హఠాత్ మరణం చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకుడు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, టిడిపి నాయకులు గేదెలబంద గ్రామంలో చేరుకొని రవీంద్ర పార్థివ దేహాన్ని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్ర మరణం తీరని లోటు అని తక్కువ రోజుల్లో ప్రజాభిమానాన్ని పొందిన వాడని చెప్పారు. రవీంద్ర కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని ఏసమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సుబ్బారావు, తామర్ల సత్యనారాయణ, శ్రీనాథ్, టిడిపి నాయకులు మహేష్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జరడలో ఏనుగుల బీభత్సం... పంటలు ధ్వంసం

విశాలాంధ్ర -కురుపాం : మండలంలో జరడ పంచాయతీ గిరి శిఖర గ్రామాల్లో నాలుగు ఏనుగులు గుంపు శనివారం సంచరిస్తూ గిరిజనులు సాగు చేస్తున్నటువంటి పోడు వ్యవసాయాన్ని ధ్వంసం చేస్తున్నాయి. ఈ సందర్భంగా గిరిజన ప్రజలు మాట్లాడుతూ నిత్యం కొండలకు వెళ్లి పోడు వ్యవసాయం సాగు చేస్తూ జీవనం సాగిస్తుంటామని అంతేకాకుండా ఇల్లు కూడా కొండల కు దగ్గరలో ఉంటాయని కావున ఏనుగులు ఏ క్షణాన మా ఇల్లుపై దాడి చేస్తాయని బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉంటున్నామని ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందించిన సమయంలో ఏనుగులు రూపంలో ఇలా పాడు చేయడం ఆర్థికంగా కూడా చితికి పోతున్నామని కావున అటవీశాఖ అధికారులు స్పందించి ఏనుగులు మా పరిసర గ్రామాల నుండి దూర ప్రాంతానికి తరలించాలని కోరుతున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

- ఆగస్టు 20న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాక!
- డిసిసి అల్లూరి జిల్లా మాజీ అధ్యక్షుడు సుబ్బారావు వెల్లడి

విశాలాంధ్ర-చింతపల్లి : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మన్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని ఆ పార్టీ అల్లూరి జిల్లా మాజీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వంతల సుబ్బారావు అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మన్య ప్రాంతంలో ఘన విజయం సాధించేందుకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ పునాదులు వేసుకునేలా గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుండే శక్తి వంచన లేకుండా పాటుపడాలన్నారు. రాబోయే ఎన్నికలలో మన్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, రాహుల్ గాంధీకి ప్రధానమంత్రి పదవి బహుమతిగా ఎందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ నెల 20 వ తేదీన కాంగ్రెస్ పార్టీ దేశ నాయకులతో పాటు రాష్ట్ర ముఖ్య నాయకులు చింతపల్లి రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భం ఆయన కోరారు. ఈ సమావేశంలో గూడెం కొత్తవీధి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కిల్లో చిరంజీవి, మాజీ ఎంపీటీసీ గుంట జిన్ను, మాజీ సర్పంచ్ వంతల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి గురుమూర్తి, పాంగి రామకృష్ణ, మొట్టడం బాలరాజు,గెమ్మలి బొజ్జన్న, కృష్ణ, కొర్ర జగన్, తాంబెలి ఆనంద పాల్. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పొదలు తొలగింపు

విశాలాంధ్ర-ఎటపాక : అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల సెంటెన్స్ పాఠశాల నుంచి ఎర్ర బోరు గ్రామం వరకు వెళ్లే రహదారికి ఇరువైపులా పొదలు ఎపుగా పెరిగాయి.దాంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. కావున ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడే వారు.ముఖ్యంగా రాత్రి సమయంలో ఆ రహదారి లో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు భయపడుతూ వుండే వారు. ఆటో యూనియన్ జెఏసి అధ్యక్షులు మర్మం శంకర్,తన మిత్ర బృందం అయినా ఆటో యూనియన్ సభ్యుల సహకారం తో శ్రమదానానికి నడుం బిగించి ఆ రహదారి కి ఇరువైపులా వున్నా పొదలను తొలగించడం జరిగింది. ఆ ఇరువైపులా వున్నా పొదలను తొలగించడంతో రహదారిన వెళ్లే వాహనదారులు, గ్రామస్తులు, పలువురు రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి కాకాని సురేష్, తోట చిన బాబు రావు,నోముల కృష్ణ, నేర్రబోయిన వెంకన్నబాబు, గన్నబోయిన రాజు, జెట్టి హరి, దుద్దుకూరి రాము, కట్టాం వెంకటేష్, గోసుల రఘు, యర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ స్కూల్లో జెండాను ఆవిష్కరించిన లయన్స్ క్లబ్ చైర్మన్

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో లైన్స్ క్లబ్ స్కూల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ పతాకాన్ని లైన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ చింతల చలపతిరావు ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. ఈకార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి వెంకటనాయుడు, సభ్యులు డాక్టర్ భోగి ఈశ్వరరావు, కొల్లి తిరుపతిరావు, లయన్స్ క్లబ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ సహాయకుల పే స్కేలు, ప్రమోషన్లు ఇతర సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బలిజిపేట : బలిజిపేటలో గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ)ల సమావేశంలో లిసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పరిధిలో రైతులకు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తున్న వీఆర్ఏలకు గత ఏడు సంవత్సరాల నుండి జీతాలు పెరగలేదు నెలకు కేవలం 11000 రూపాయలు జీతంతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నారు పెట్రోలు డీజీలు వంట గ్యాస్ కరెంటు చార్జీలు విద్య వైద్యం నిత్యవసర వస్తువులు ధరలు అనేక రేట్లు పెరిగే తమ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దలను అధికారులను ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేదని టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వీఆర్ఏలు కష్టాలు తీరుతాయని ఆశించిన 14 నెలలు గడుస్తున్నా నేటికీ సమస్య పరిష్కారం నాకు నోచుకోలేదు కావున గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏలు) న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరారు కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం మండల అధ్యక్షులు తోట బాబురావు, కార్యదర్శి సుదర్శన, శ్రీను, మరియమ్మ, నక్షత్రమ్మ, సింహాచలం, జ్యోతి తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి గౌతు లచ్చన్న

విశాలాంధ్ర-పార్వతీపురం : భావితరాలకు స్ఫూర్తిదాయకం సర్దార్ గౌతు లచ్చన్నఅని శాసనసభ్యులు బోనెల విజయచంద్ర తెలిపారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలనువేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు, సామాజిక కార్యకర్త డా.సర్దార్ గౌతు లచ్చన్నని కొనియాడారు. దూరదృష్టి, దృఢమైన గాంధేయవాదంతో అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. హరిజన సేవా సంఘాన్ని స్థాపించి, వారి కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశాడని తెలిపారు. రైతు రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అఖిల భారత కిసాన్ సభను నిర్వహించిన ఘనత ఆయనిదేనని తెలిపారు.రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలవడమే కాకుండా రైతుల హక్కులను కాపాడటానికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి ఇ.అప్పన్న, జిల్లా శాలివాహన కుమ్మరి సంఘ ప్రధాన కార్యదర్శి ఉరిటి యాదవ్, ఇతర అధికారులు, నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం అదృష్టం

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ అప్పలస్వామి

విశాలాంధ్ర-చింతపల్లి : భావి తరాల ప్రజల భవిష్యత్తు కోసం బ్రిటీష్ పాలకులపై పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల ను స్మరించుకోవడం అదృష్టం గా ప్రతి ఒక్కరూ భావించాలని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ డీ ఆర్ డా. ఎ. అప్పలస్వామి అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పరిశోధనా స్థానం వద్ద శాస్త్రవేత్తలు, సిబ్బంది, పాలిటెక్నిక్ విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహానుభావులు పాల్గొన్నారని, పాల్గొన్న యుద్ధ వీరుల నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో దేశ అభివృద్ధికి మన వంతు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డు లు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో ఎల్లంకి. రాజేశ్వరి, సర్వసిద్ధి మురళి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, కార్మికులు, పాలిటెక్నిక్ అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తిలోనే కాదు ప్రవృత్తిలో కూడా 'రమణ' బేష్

డాగ్స్ స్క్వాడ్‌లోనే కాదు.. పొలం పనిలో కూడా రమణ అందరికీ ఆదర్శమే...

విశాలాంధ్ర-పార్వతీపురం: పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతూ, తన తల్లిదండ్రులవృత్తిని ప్రవృత్తిగా కొనసాగిస్తూ పలువురికి ఆదర్శంగా రమణ నిలుస్తున్నారని చెప్పవచ్చు. పోలీస్ శాఖలో 34 ఏళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న చందక రమణ అంటే తెలియని వారు ఉండరు. ఎందుకంటే పోలీస్ డాగ్స్ ఎక్కడ ఉంటే అక్కడ ఉంటారుగనుక. ఏకార్యక్రమం జరిగిన పోలీస్ శాఖలో క్రియాశీలక పాత్ర పోషించే పోలీస్ డాగ్స్ ను, వాటిరక్షణను చూసే రమణ ఉద్యోగం అయ్యాక ఖాళీఉన్న సమయంలో తనస్వగ్రామం నెల్లిమర్ల మండలంలోని ఒమ్మి గ్రామంలో తల్లిదండ్రులద్వారా వచ్చిన రెండెకరాల భూమిలో సాగుచేస్తూ పంటలను పండిస్తున్నారు. శనివారంనాడు ఆయన పొలం పనులు చేస్తున్న దృశ్యాలను స్టేటస్ లో పెట్టగా విశాలాంధ్ర ఆయనను పలకరించగా పలువిషయాలు తెలిసాయి. తాను 1992 బ్యాచ్‌కు చెందినవాడినని, అప్పట్లో 11 ఏళ్లపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రే హ్యాండ్స్‌లో పనిచేశానని తెలిపారు. 20 ఏళ్లనుంచి డాగ్స్ స్క్వాడ్ లో పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశాలు, సూచనలతో పాటు డిఎస్పీ థామస్ రెడ్డి, ఆర్ఐ రాంబాబుల

వ ర్య వే క్ష ణ లో వా రి సూచనలు తూచా తప్పక పాటించి అమలుచేయ డంలో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. తనకు తల్లిదండ్రులే దేవుళ్ళని, వారి మార్గదర్శకంలోనే నడుస్తున్నానని తెలిపారు. ఉద్యోగకర్తవ్యనిర్వహణలో క్రమశిక్షణతో ఉంటానని తెలిపారు. జిల్లాలో నాక్స్, లైకా, బిందు, డాలీ, శాండీ లనే పోలీస్ డాగ్స్ ఉండగా, వాటినితనతో పాటు రామారావు, ఉమామహేశ్వరరావు, భాస్కరరావు, సంతోష్ కుమార్లుము కలిసి సంరక్షణ చేస్తామని తెలిపారు. ఐదుగురు కలిసి వాటినిరక్షించుకోవడానికి, ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావడానికి కృషిచేస్తామని తెలిపారు. తమకంటే డాగ్స్ ఎంతో తెలివైనవని చెప్పారు. చెప్పిన ప్రతిపనిని చాలా సులభంగా చేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరును డాగ్స్ తెచ్చిపెడుతున్నా యన్నారు. తనకు ముగ్గురు ఆడపిల్లలని, ఒకరు రైల్వేలో పనిచేయగా, ఇంకో అమ్మాయి ఇటీవల సివిల్ పోలీస్ ఫలితాల్లో ఎంపికయ్యారని, మూడో అమ్మాయి హైదరాబాదులో సివిల్స్ కోసం కోచింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలు సూచనలు పాటిస్తూ సక్రమంగా విధులను నిర్వర్తిస్తూ వృత్తికి న్యాయం చేస్తూ, తల్లిదండ్రుల ప్రవృత్తిని కూడా ఆచరిస్తూ ముందుకు వెళుతున్నట్లు రమణ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా ఆవిర్భావం తర్వాత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లోనూ, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాగ్స్ స్క్వాడ్ సేవలు అభినందనీయం.

ప్రభుత్వ సంక్షేమ పథకాల ఇంటింట ప్రచారంలో ఈశ్వరమ్మ

ఎక్కడకి వెళ్ళినా పుష్పలంగా ప్రజాదరణ
నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం

విశాలాంధ్ర పాడేరు : కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏదాది పూర్తి చేసుకొన్న నేపధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్త సహకారంతో సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో చేరవేస్తూ అమలు చేయడం, ఒక భాగం అయితే.. వాటిని పర్యవేక్షణ చేయడం అధికార్ల వంతు కాగా క్షేత్ర స్థాయిలో ఇంటింటికి ప్రచార రూపంలో తీసుకొని వెళ్ళడం అనేదే పెద్ద శవాల్‌తో కూడుకొన్న పెద్ద సమస్య...? అటువంటి పెద్ద శవాలను సైతం లెక్క చేయకుండా ఎన్నో ఒడిదుడుకుల మధ్య సమస్యలను అధిగమిస్తూ పాడేరు నియోజకవర్గంలో లేడీ సింగమలై గిడ్డి ఈశ్వరి తనదైన శైలిలో దూసుకు పోతు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తూ ప్రజల్లో చేరవేస్తూ పార్టీ కేడర్ ను మరింత ఉత్తేజ పరుస్తూ పూర్వ వైభవం తీసుకొని వస్తున్న దిశగా అడుగులు మడుగులై వేస్తున్నారు. ఈశ్వరమ్మ నియోజక వర్గంలో ఏక్కడ వెళ్ళిన నీరాజనాలు పలుకుతున్నారు. ప్రజా ధారణ రోజు రోజుకు పెరుగుతూనే వస్తుంది. పాడేరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీకి చెందిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు గెలిచి ఉన్నపటికీ కనీసం మండల కేంద్రాలకు కూడా వెళ్ళిన పరిస్థితి లేదు దాంతో ఈశ్వరమ్మకు కలిసి వచినట్లే..? కాగా పాడేరు నియోజకవర్గంలో 2 గ్రూపులు గా విడిపోయిన పరిస్థితి ఉన్నపటికీ కూడా ఈనెల 9న ఆదివాసీ దినోత్సవం వేడుకలు జరుపుకొనే కార్యక్రమనీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరు వచ్చిన సందర్భంలో కార్యక్రమం విజయవంతం చేయడంలో ఈశ్వరమ్మ కీలక పాత్ర పోషిస్తువచ్చారు. ఇక్కడ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ఈశ్వరమ్మా ప్రశంసలు అందుకున్నారు. దీంతో మరింత ఉత్తేజంతో దూసుకు పోతున్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పాడేరు గ్రూపు రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని గత సార్వత్రిక ఎన్నికల్లో మనవాళ్లే వైసీపీకి పనిచేసిన సంఘటనలు తన దృష్టికి వచ్చాయని పాడేరు నియోజకవర్గంలో ఎవరు ఏం చేస్తున్నారన్నది స్పష్టంగా ఒక నివేదికే నా దగ్గర ఉందని ఘాటుగా విమర్శించడం వెనక ఆ గ్రూపు రాజకీయ లావారికి ఘాటుగా తగిలినట్టే అవ్వడం ఈశ్వరమ్మకు సానుకూల సాంకేతాలు వచ్చింది అనడంలో ఎటువంటి సందేహమే లేదు.మిగతా 2 గ్రూపుల నాయకుల భవిష్యత్‌పై నీలి మేఘాలు కమ్ముకొన్నట్లే కనివిస్తునట్లు కనిపిస్తుంది. ఇదే ప్రజా ధారణ తో పార్టీ పూర్వ వైభవం తీసుకొని వస్తె రాబోయే ఎన్నికల్లో ఈశ్వరమ్మ నియోజక వర్గంలో తిరుగు లేని నాయకురాలిగా చెరగని ముద్ర వేసుకోవడం కాయం.

పెదవలస వైసీపీ పంచాయతీ కమిటీ అధ్యక్షులు ఎన్నిక

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని పెదవలస పంచాయతీ దోకులూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, ఉపాధ్యక్షులు వంతల అరుణకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెదవలస పంచాయతీ కమిటీ అధ్యక్ష కార్యదర్శుల నియామకం పై పంచాయితీ కార్యకర్తలు నాయకులు అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ మాట్లాడుతూ అధినేత జగన్మోహన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాల్సిన బాధ్యత ఈ పంచాయితీ కమిటీల పై ఉందని ఆయన తెలిపారు.పంచాయతీ కమిటీ సభ్యులుగా కంకిపాటి శ్రీరాములు,ప్రధాన కార్యదర్శిగా రాట కన్నబాబు, గడుతూరి జయరామ్, మర్రి చంటిబాబు, దేశెట్టి రాంబాబు, రైతు విభాగం అధ్యక్షులుగా కంకిపాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా జుర్ర బాలరాజు, మహిళ విభాగం అధ్యక్షులుగా పూజారి మంగ, ప్రధాన కార్యదర్శిగా రాట సునీత. యూత్ విభాగం అధ్యక్షులుగా గడుతూరి శేఖర్ ప్రధాన కార్యదర్శిగా కంకిపాటి నవీన్ కుమార్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎటపాక : 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎటపాక మండలం తోటపల్లి శ్రీఆదిత్య స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆదిత్య స్కూల్ చైర్మన్ కడియాల వెంకట్, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. చిన్నారులు స్వతంత్ర్య సమర యోధులు వేష ధారణలో అలరించారు.

అబద్ధాల జోరు... స్థానిక మంత్రి తీరు

- ప్రతీ నిర్మాణం ఆమె చేపట్టాననడం హాస్యాస్పదం
- మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : మంత్రి సంధ్యారాణి జోరుగా అబద్ధాలు ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని మంత్రి సంధ్యారాణి చేశారని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయం,బైపాస్ రహదారి,వైటీసీ భవనం మరియు డెబ్బై శాతం గత ప్రభుత్వం హయాంలోనే పూర్తయిన ఆసుపత్రి భవనాలను నేడు ఆమె చేసిన అభివృద్ధిగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అబద్ధాలను ప్రజలు గుర్తిస్తున్నారన్నారు.ఇప్పటికైనా వాస్తవాలు బయటపెట్టకపోతే సాలూరు పట్టణాన్ని సంధ్యారాణి నిర్మించారని చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు.2004-05 లో నిర్మించిన మున్సిపల్ కార్యాలయం తెదేపా ప్రభుత్వ హయాంలో సంధ్యారాణి నిర్మించానని చెప్పటం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. 2009 లో సంధ్యారాణి తెదేపా చేరారని గుర్తుచేశారు. తహశీల్దారు కార్యాలయం కూడా తెదేపా ప్రభుత్వం నిర్మించిందని సంధ్యారాణి ప్రచారం చేశారని వాస్తవానికి తహశీల్దారు కార్యాలయానికి నిధులు తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మంజూరు అయ్యాయన్నారు. 2012లో శంకుస్థాపన గావించి 2014 ఫిబ్రవరిలో నిర్మాణం పూర్తయినప్పటికీ ఎన్నికల కోడ్ రావడంతో ప్రారంభోత్సవం చేయలేకపోయామని తెలిపారు. ఎన్నికల అనంతరం అప్పటి జిల్లా మంత్రి మృణాళిని ప్రారంభించరన్నారు. ఇందులో సంధ్యారాణి ప్రమేయం ఏముందని ప్రశ్నించారు. తహశీల్దారు కార్యాలయం తానే నిర్మించానని సంధ్యారాణి సెల్ఫీలు దిగినవిషయం ప్రజలంతా గమనించాలన్నారు. బైపాస్ రహదారి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించి వైకాపా ప్రభుత్వం హయాంలో పూర్తయిందన్నారు. మధ్యలో 2014-19 వరకు తెదేపా అధికారంలో ఉందని అప్పుడు ఎందుకు బైపాస్ రహదారి పూర్తిచేయలేకపోయారని ప్రశ్నించారు.తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ఆమె చేసినట్లు చెప్పుకోవడం పరిపాటిగా మారిందన్నారు. 2006 లో ఎమ్మెల్యే అయ్యానని అప్పటినుండి 2024 వరకు ఎమ్మెల్యేగా కొనసాగానని ఈకాలంలో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తున్నాని అంతేతప్ప అంతకుముందు జరిగిన అభివృద్ధిని ఏనాడు ప్రస్తావించలేదన్నారు. 2014లో తెదేపా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఎమ్మెల్సీగా ఆరేళు పనిచేసిన సంధ్యారాణి ఆ సమయంలో తీసుకొచ్చిన నిధులు, నిర్మించిన నిర్మాణాలు ఏమిటో తెలియజేస్తే హర్షించేవారిమన్నారు. అలా కాకుండా తాను చేసిన అభివృద్ధిని ఆమె చేసిందని చెప్పుకోవడం తగదన్నారు. నియోజకవర్గం తన హయాంలో నిర్మించిన రహదారులు గుండా మంత్రి సంధ్యారాణి ప్రయాణిస్తున్నారని, చివరకి ఆమె స్వంత గ్రామం కవిరిపల్లికి కూడా తానే రహదారి నిర్మించానని చెప్పారు.అభివృద్ధి పనులపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమని రాజన్నదొర అన్నారు.కొఠియా సమస్యను పరిష్కరిస్తానని చెప్పిన మంత్రి సంధ్యారాణి ఆదిశగా ప్రయత్నం చేయకపోవడం శోచనీయ మన్నారు. రాష్ట్రం లోకూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారం లోకి వస్తే,అధికారంలో ఉన్న మంత్రి అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెడు తున్నారన్నారు. గిరిజన గ్రామాలలో జీఓ నంబర్ 3ని పునరుద్ధరిస్తూ, షెడ్యూల్డ్ గ్రామాలగా గుర్తిస్తామని ఎన్నికలలో హామీని గుప్పించి గిరిజనులను మోసం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ వైస్ ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్ గిరిరఘు, సింగారపు ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

టిడిపి అనుబంధ సంఘాల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-జీకే విధి : జీకే వీధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు, సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో16 పంచాయతీల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పాల్గొనగా 18 అనుబంధ సంఘాలు ఎన్నిక నిర్వహించడం జరిగింది. అనుబంధ సంఘాల కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు: టీన్సప్: గుంట బుజ్జిబాబు, ముక్కాలి ఐశ్వర్య

అంగన్వాడి : మామిడి నాగేంద్ర, సిరి బాల సంతోష్ కుమార్. తెలుగు యువత: ముర్ల కోటేశ్వరరావు, దేశ గిరి గంగాధర్. **వర్తక సంఘం :** రాజారపు రాజులు, **ఐటీడీపి :** ముర్ల భూపతి, సాగిన అనిల్ కుమార్. **తెలుగు రైతు :** కీల్లో సింహాచలం, **లీగల్ సెల్ :** ముక్కలి మహేష్

ఎస్టీ సెల్ : పోతురాజు కృష్ణ, తిరుపల్లి మన్మధరావు ట్రెకర్, మొట్టడం రాజబాబును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొత్తూరు కొండలరావు, కొర్ర బలరాం, ముక్కలి మహేష్, మామిడి నాగేంద్ర, మొట్టడం వీర వెంకట ప్రసాద్గా పాడి శ్రీనివాస్గార, సిరిబాల సంతోష్‌కుమార్, లువ్వాబు మత్స్య రాజు, దేశగిరి గోవింద్, కొండముల గోవింద్, లకేరామారావు, ముర్ల భూపతి, కాకురి వెంకటరమణ, పాడి కృష్ణకుమార్, బేరా రాజబాబు, మొట్టడం శరబాన్నదొర,సాగిన రంగారావు, మామిడి చంటిబాబు, వేముల శ్రీను, కొర్రపోలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని తాజంగి పంచాయతీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు అంబరాన్ని అంటాయి. గ్రామంలోని రాధాకృష్ణుల మందిరం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వంతల మహేశ్వరి, వార్డు సభ్యుడు కిల్లో సదాశివ, వైకాపా నాయకులు కోరాబు అంగదరావు, వంతల బాబురావు తదితరులతో పాటు గ్రామ పెద్దలు, అశేష భక్త జనం తరలివచ్చి రాధాకృష్ణుల ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికంగా తరలివచ్చిన భక్తజన సందోహాన్ని నియంత్రించేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం, గిరిజన సాంప్రదాయ దింసా నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించడం తమ పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం అన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. భారతీయ ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలో రాధాకృష్ణుల వేషధారణలతో పాటు వివిధ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని గోపికల నడుమ ఉట్టి కొట్టే కార్యక్రమం ఆద్యంతం భక్తులు, చూపరులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సహా వందలాదిగా తరలివచ్చిన భక్తులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో అలరించారు.

చింతపల్లి : మండల కేంద్రానికి కూత వేటు దూరంలోని

అంతర్ల గ్రామం వద్ద గల విజ్ఞాన భారతి పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి.మోహన్‌రావు మాట్లాడుతూ పాఠశాల దశ నుండి విద్యార్థిని, విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయా లతో పాటు విలువలను నేర్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందఎన్నారు. దీనిద్వారా భావితరాలకు భారతదేశ సంస్కృతి, సాంప్ర దాయాలు తెలిసే అవకాశం ఉందన్నారు. చిన్నారి విద్యార్థినీ, విద్యార్థులు గోపికలుగా, చిన్నికృష్ణులుగా అలంకరించుకొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు పి.వెంకటేష్, ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవహ కే శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : మండలంలో గల పెద బుడ్డిడి గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. వేకువజామునుండే గ్రామంలోగల శ్రీకృష్ణ (గీతాశ్రమం) మందిరంలో భక్తులతో గీతాపారాయణ పఠనంతో ప్రారంభమైన కార్యక్రమం కృష్ణ మందిరంలో ఆశ్రమ నిర్వాహకులైన కర్రి శ్రీరాములు వావిలపల్లి శ్రీరాములు నాయుడు ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సాయంత్రం యువత ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ జరిగింది. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిని పొట్నూరు జ్యోతి ద్వితీయ బహుమతిని పొట్నూరు శ్రీనివాసరావులతో పాటు మాజీ ఎంపీటీసీ సభ్యులు సీమల బాబూ భువన మోహన్ రావు ప్రథమ ద్వితీయ విజేతలకు నగదు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ

కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీ సభ్యులు సీమల బాబూ భువన మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామ జిల్లా మండల కేంద్రంలోని రాజుపేట కాలనీ వడ్డిగూడెం విఆర్ పురం రేఖపల్లి పలు గ్రామాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు రాజుపేట కాలనీలో శ్రీకృష్ణుని వేషధారణలో

పిల్లలను అలంకరించి పందిరి కి ఉట్టి కట్టి గ్రామస్తులందరూ కృష్ణాష్టమిని కన్నుల పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు కృష్ణుని గురించిశ్రీ కృష్ణాష్టమి ప్రాముఖ్యతను ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించారు. హిందూ మతంలో శ్రీ కృష్ణుడి పుట్టినరోజుగా జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగనీ. ఇది భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచే పవిత్ర వేడుకగా వర్ణించారు. ఈ రోజున, ప్రజలు ఉపవాసం ఉంటారనీ, ప్రత్యేక పూజలు చేస్తారనీ తెలిపారు. ఉట్టి కొట్టి ఆనందోత్సాహాల మధ్య శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు పిల్లలు పాల్గొన్నారు.

సీతానగరం : శనివారంనాడు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అన్ని గ్రామాల్లో, దేవాలయాల్లో, ఇళ్లల్లో శ్రీకృష్ణునికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. చాలాగ్రామాల్లో ఉయ్యాలలో శ్రీకృష్ణుడి ప్రతిమను జన్మదిన

వేడుకలు నిర్వహించారు. ప్రతి ఇంటిలో తల్లులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ గావించి మురిసి పోయారు. సాయంత్రంపూట కోలాటం, భజనలు, పాటలతోపాటు వుట్టికొట్టే కార్యక్రమాలను యువకులు ఉత్సాహభరితముగా నిర్వహించారు.ఇదిలాఉండగా బగ్గందొరవలస గ్రామంలో మాస్ బాలు యాదవ్ ఆధ్వర్యంలో రామ మందిరంవద్ద శ్రీకృష్ణాష్టమిసందర్భంగా హరేరామ హరే రామ, రామరామహరే హరే,కృష్ణ కృష్ణ హరే హరే నామ సంకీర్తన (రామమంత్రం జపం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీతానగరం భజన బృందంకు చెందిన జగ్గి స్వామి, రమేష్ మరియు శ్రీకంతపోలమ్మ భజన బృందంకు చెందిన సాదాపు తిరుపతి నాయుడు, బీజ సూర్యనారాయణ, గంగులు. గ్రామ ప్రజలు, మహిళా పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
ఆదివారం 17, ఆగస్టు 2025

ఘన జీవామృతం తయారీపై అవగాహన

విశాలాంధ్ర – బలిజిపేట : మండలం పనుకువలస గ్రామంలో బంకెళ్ళ సింహాచలంనాయుడు పొలంలో వరి, పామాయిల్ మరియు ఉద్యాన పంటల కొరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కావలసిన ఘన జీవామృతము 100కేజీ, ద్రవ జీవామృతం 400 లీటర్లు మరియు పంచగవ్య కొరకు 10 కేజీల ఆవు పేడలో 1కేజీ కేజీ ఆవు నెయ్యిను ప్రకృతి వ్యవసాయం మండల ఇన్చార్జి లక్ష్మీ మేడం సమక్షంలో కలపడం జరిగినది. జీవామృతాల తయారీకి ప్రతి వంద కేజీల ఆవు పేడకు రెండు కేజీల పప్పుల పిండి రెండు కేజీల బెల్లం గుప్పెడు పుట్టమన్ను 10 నుండి 15 లీటర్ల గోమూత్రం తీసుకొని పై పదార్థాలన్నింటినీ గోమూత్రంలో విడివిడిగా కలుపుకొని ఆవు పేడలో వేసుకొని ఉండలుగా చేసి నీడలో వారం రోజులు ఆరబెట్టాలి. ద్రవ జీవామృతం కొరకు 200 లీటర్ల నీటిలో 10 కేజీల ఆవు పేడ, 10 లీటర్ల దేశి గోమూత్రము, రెండు కేజీల బెల్లము రెండు కేజీల పప్పుల పిండి గుప్పిడి పుట్ట మన్ను కలుపుకొని వారం రోజుల్లో కావలసిన పంటలకు వేసుకోవాలని వివరించారు. ఈ జీవామృతాలను వేయడం వలన భూమిలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది పంటలకు కావలసిన అన్ని రకాల సూక్ష్మ పోషకాలు లభిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా రైతు సింహాచలం నాయుడు మాట్లాడుతూ ఎరువుల ఖర్చును తగ్గించుకోవచ్చని, పంటల దిగుబడి కూడా బాగుంటుందని తోటి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తిరుపతిరావు గంగమ్మ రైతులు పాల్గొన్నారు.

భయం గుప్పెట్లో బైపాస్ రహదారి

ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర–పార్వతీపురం టౌన్: జిల్లా కేంద్రంలోని బైపాస్ రహదారిలో ప్రయాణం చేయాలంటే వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ బైపాస్ రహదారి గుండా విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం రాయగడ గుమ్మలక్ష్మీపురం తోపాటు ఇతర రాష్ట్రాలకు కూడా నిరంతరం భారీ వాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. ఈ రహదారిలో భారీ వాహనాలు ప్రయాణిస్తున్న సందర్భంగా ఎప్పటికప్పుడు పెద్ద పెద్ద గోతులు ఏర్పడుతుంటాయి. ఏర్పడిన గోతులలో ప్రజల బాధపడలేక అధికారులు నామమాత్రంగా గోతులను కప్పుతూ పని అయిపోయిందని చేతులు తెలుపుకుంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఈ రహదారిలో పెద్దపెద్ద గోతులు ఏర్పడటంతో ఎటువంటి ప్రమాద సూచికలు రహదారుల భవనాలు శాఖ అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులతో పాటు భారీ వాహనదారులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారిని బాగు చేయాలని ప్రజా సంఘాలు, ప్రజలు ఎన్ని మారులు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ వారి వినతులు పెడచెవిని పెడుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో ఈ బైపాస్ రహదారి మరమ్మత్తులకు చర్యలు తీసుకొన్న దాఖలాలు కనబడటం లేదు. అలాగే విజయనగరం నుంచి ఒరిస్సా కు వెళ్లే పార్వతీపురం పట్టణంలోకి ప్రవేశించే ప్రధాన రహదారిలోని వసుంధర నగర వద్ద ఉన్న కలవర్టుకు రక్షణ గోడ కూలిపోయి నెలలు గడుస్తున్నప్పటికీ ఈ రక్షణ గోడ నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ఈ ప్రాంతంలో నిరంతరం పాఠశాలల పిల్లలు, వృద్ధులు తిరుగుతూ ఉంటారని, ఎప్పుడు ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందో అని ఈ ప్రధాన రహదారిలో నిరంతరం ప్రయాణం చేసే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు పట్టణానికి చెందిన ఈ రహదారులపై దృష్టి సారించి మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

యువకుడు వినయ్‌కి ఓఎస్డీ చేతులమీదుగా సేవా పురస్కారం

విశాలాంధ్ర–ఎటపాక : చిన్న తనం నుండే సేవలు అందిస్తున్నాడు. యువ కుడిగా ఎదిగాక సేవే తన కేరాఫ్ అడ్రస్ గా చేసుకున్నాడు. రోడ్డు ప్రమాదం, అగ్ని ప్రమాదం, ఆపదలో అనాథలు ఇలా తనకు సమాచారం అందగానే టక్కున అక్కడ వాలిపోతాడు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలింపుకు సహాయపడతాడు. అనాధ శవాలు,రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం. పాలైన వారి మృతదేహాల తరలింపుకు తనదైన సహకారం అందిస్తాడు. యటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన ముదిగొండ వినయ్ కుమార్. సేవా గుణాన్ని తమ సిబ్బంది ద్వారా తెలుసుకున్న రంప చోడవరం ఓ ఎస్ డి జగదీష్ అడహాళ్లి యటపాక పోలీస్ స్టేషన్లో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శభాష్ వినయ్ అంటూ బహుమతి అందించి అభినందించారు. సేవకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందంటూ ముందుముందూ సామాజిక సేవ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ కన్నప్ప రాజు, ఎస్సై అప్పల రాజు,సిబ్బంది పాల్గొన్నారు.

నేడే ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం

- ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం
- చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ (సతీష్)

విశాలాంధ్ర–చింతపల్లి : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 69వ ఆవిర్భావ దినోత్సవం నేడేనని, ఆ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చింతపల్లి ప్రెస్ క్లబ్ పరిధి అన్ని మండల కేంద్రాల్లో ఈనెల 17న (ఆదివారం) ఏపీయూడబ్ల్యూజే 69 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహించేందుకు మిత్రులు ముందుకు రావాలన్నారు. ప్రెస్ క్లబ్ పరిధి చింతపల్లి, జీకె వీధి, కొయ్యూరు మండల కేంద్రాలతో పాటు, జీకే వీధి మండలంలోని సీలేరు కేంద్రంలోనూ అక్కడి పాత్రికేయ మిత్రులు కూడా యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే సంఘ పాత్రికేయులంతా విధిగా మొక్కలు నాటడం, పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు ఏది వీలైతే అవి చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్ట్ మిత్రులందరూ సమైక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు పోలీసుల ఫ్లెక్సీలు ఏర్పాటు

విశాలాంధ్ర–జీకే వీధి : మండలంలోని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం గిరి యువతకు వాహనదారులకు అవగాహన కోసం రాష్ డ్రైవింగ్, తగిన పత్రాలు లేకుండా ప్రయాణించే యువకులకు అవగాహన కోసం ప్రమాదాలను నివారించేందుకు ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జీకే వీధి ఎస్సై అప్పలసూరి అన్నారు. ఈ అవగాహన ఫ్లెక్సీలను ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో కూడలిలలో ఏర్పాట్లు చేస్తున్న పోలీస్ శాఖ సిబ్బంది.

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ నిర్వహణ

విశాలాంధ్ర–పార్వతీపురం : జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిసరాలలో మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంను నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు, అదేవిధంగా డిసిఆర్బి, ఎస్బి, కమ్యూనికేషన్, మహిళా సెల్, డిపిఓ, ఆర్మ్ రిజర్వు ఆఫీసులు మరియు జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు, ఎస్డిపిఓ, సర్కిల్ కార్యాలయాల అధికారులు మరియు సిబ్బంది అందరూ పాల్గొని, వారి స్టేషన్లు/కార్యాలయాలు శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలును, పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.

సీతానగరంలో... స్థానిక పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరాలను ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది పరిశుభ్రం చేశారు. చెత్త చెదారాన్ని తొలగించారు. ప్రతినెల మూడవ శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.